ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం యువత బాధ్యత

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : సమర్ధవంతమైన ప్రజాస్వామ్య పరిపాలన జరగాలంటే యువత ఓటు యొక్క ప్రాధాన్యతను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవడం ద్వారా స్ఫూర్తిదాయకమైన పాలన సాధ్యమవుతుందని తద్వారా రాష్ట్రం దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని మార్కాపురం తహసీల్దారు ఎస్ శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో శనివారం ఉదయం ఓటుహక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రక్రియలపై యువతను చైతన్య పరిచే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ మార్చి 31-2023 నాటికి 17 సంవత్సరాలు నిండి 18వ సంవత్సరంలో అడుగు పెట్టిన వారు సైతం ఓటరుగా నమోదు చేసుకోవచ్చునన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దాం

భక్తులకు పర్యావరణ పరిరక్షణ సంస్థ పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజ లందరూ పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహములను పూజించాలని పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ జి.వీర భద్రాచారి పిలుపునిచ్చారు. శనివారం సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నేడు యువత అత్యుత్సాహంతో ఎత్తైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూజించేందుకు ముందుకు సాగుతున్న తీరును పెద్దలు నివారించాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ప్రభుత్వం, కాలుష్య నియంత్రణ మండలి కఠిన చర్యలు ద్వారా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నియంత్రించక పోవడం దురదృష్టకరమని అన్నారు. పిఓపి విగ్రహాలు వినియోగం పర్యావరణ పరిరక్షణకు విఘాతం తోపాటు భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదమున్నదని అన్నారు. ఐదు,ఆరు అడుగుల మట్టి వినాయక విగ్రహాల కొరకు, చిన్న వినాయక విగ్రహాలు కొరకు ఈ నంబర్ 6301796606ను సంప్రదించ వచ్చునని తెలిపారు.

గురువాజీపేట వార్డు సభ్యురాలిగా రెక్కల సుశీల గెలుపు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం గురువాజీపేట పంచాయతీలో రెండవ వార్డు సభ్యురాలిగా రెక్కల సుశీల 27 ఓట్లతో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిగా గెలుపొందింది. శనివారం గురువాజీపేట పంచాయతీ వార్డు సభ్యురాలి ఉప ఎన్నిక ఉత్కంఠ భరితంగా సాగింది. మధ్యాహ్నం వరకు ఓటింగ్ జరగగా మొత్తం 214 మంది ఓటర్లు ఉండగా 169 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం నుంచి జరిగిన ఓట్ల లెక్కింపు రిటర్నింగ్ ఆఫీసర్ యు వి నారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో టిడిపి బలపరిచిన అభ్యర్థి రెక్కల సుశీల 99 ఓట్లు దక్కించుకోగా వైసిపి బలపరిచిన అభ్యర్థి రెక్కల లక్ష్మకు 71 ఓట్లు వచ్చాయి. రెక్కల సుశీల 27 ఓట్లతో విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ ఆఫీసర్ యువి నారాయణ, ఎంపీడీవో మల్లికార్జున రావు ఎన్నికల ధ్రువీకరణ పత్రం రెక్కల సుశీలకు అందించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రెక్కల సుశీల గెలుపు కోసం తెదేపా నాయకులు ముచ్చుమూరి చెంచిరెడ్డి రెడ్డి, రెక్కల రమేష్, బత్తుల హరి, మడతల సుబ్బారెడ్డి, అంబటి వెంకటేశ్వర్లు, కాశయ్య, గాజుల వెంకన్న, బత్తుల వెంకటేశ్వర్లు, రెక్కల వేణు కృషి చేసినట్లు తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలిపారు.

మృత్యువులా వచ్చిన ఇసుక లారీ

- బైకును ఢీకొనటంతో ముగ్గురు యువకుల దుర్మరణం
- శోక సంద్రంలో తల్లిదండ్రులు
- న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించిన బంధువులు

మృతులు

సొమ్మసిల్లి పడిపోయిన మృతుల తల్లిదండ్రులు

విశాలాంధ్ర-తర్లుపాడు : మార్కాపురం కనిగిరి జాతీయ రహదారిపై శనివారం రాత్రి రెండు గంటల సమయంలో ఇసుక లారీ బైక్‌ను ఢీ కొట్టడంతో ముగ్గురు యువకులు దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని కలుజువలపాడు సమీపాన జరిగింది. స్థానికుల కథనం ప్రకారం రెక్కాడి తే కానీ డొక్కాడని ఎస్సీ కుటుంబాలకు చెందిన ముగ్గురు యువకులు కొనకనమిట్ల మండలంలోని అంబాపురం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన వారిద్దరూ, మరొకరు పొదిలి దళితవాడకు చెందిన వారు ఒకరు, వినోద్ 18 సంవత్సరాలు, నాని 16 సంవత్సరాలు, వీరేంద్ర 17 సంవత్సరాలు వయసు కలిగిన వీరు ముగ్గురు ఏపీ 27 ఎస్ 5312 నెంబర్ గల బైకుపై మార్కాపురం మండలంలోని రాజుపాలెంలో ఒక గ్రామం ఒకరి ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా కలుజువ్వలపాడు సమీపాన గల మార్కాపురం కనిగిరి జాతీయ రోడ్డుపై ఎదురుగా ఏపీ 27 టివై 8556 నెంబర్ గల ఇసుక లారీ ఎదురుగా వస్తున్నబైకును ఢీకొట్టడంతో వారు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సంబంధిత కుటుంబీకులు వారి బంధుమిత్రులు సంఘటన స్థలానికి చేరుకొని శోకసముద్రంలో మునిగిపోయారు. దీంతో

రోడ్డుపై బైఠాయించిన బంధువులు

మృతుల తల్లిదండ్రులు వారిని పెంచి పోషించే వారు మృతి చెందారని మాకుదిక్కు ఎవరంటూ రోధిస్తూ మా కుటుంబాలకు న్యాయం చేయాలంటూ జాతీయ రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. అక్కడకు చేరుకున్న పొదిలి సిఐ రాఘవేంద్రరావు, తర్లుపాడు మండల ఎస్సై వేముల సుధాకర్‌లతో వారి ఆవేదనలను తెలుపుకున్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, పలు రాజకీయ పార్టీ నాయకులు మృతుల కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. వారంతా దళిత కుటుంబాలకు చెందిన యువకులు వారిపై కుటుంబం అంతా ఆధారపడిందన్నారు. వారు నిత్యం రెక్కడితే కానీ వారికి డొక్కాడదు అలాంటి వారి కుటుంబాలను ప్రభుత్వ స్పందించి వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సంఘటన పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతులను మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

పాఠశాలకు పుస్తకాలు బోధనోపకరణాలు పంపిణీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని బృందావనం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు పుట్టం రాజు తాండవ కృష్ణా పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం పాఠశాలకు బోధనోపకరణాలు, శతక పద్యాల పుస్తకాలు, వ్రాత పుస్తకాలు బహుమతిగా అందజేశారు. పాఠ శాలల అభివృద్ధికి రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందన్నారు. పుట్టమ రాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే కష్టపడి చదివినట్లయితే ఉన్నతంగా రాణిస్తారు అన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. చదువుకుంటేనే సమాజంలో మంచి గౌరవం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ముందుగా శ్రీరామచంద్రమూర్తిని, రోటరీ వారిని పాఠశాల సిబ్బంది పూలమాలతో దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ చప్పిడి వీరయ్య, జాయింట్ సెక్రటరీ తమ్మన శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ జయరాం రెడ్డి, ఉపాధ్యాయులు గోపాలం శ్రీనివాసరావు, సిహెచ్ భాగ్యలక్ష్మి, దర్శి రోటరీ మాజీ అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వరరెడ్డి, ట్రెజరర్ కొల్లా భువనేశ్వరి, ప్రెసిడెంట్ చిన్ని మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కలనూతల గ్రామంలో 6వ వార్డులో వైసీపీ అభ్యర్థి గెలుపు

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని కలనూతల గ్రామ పంచాయతీ పరిధిలో 6వ వార్డుకు జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ శనివారం ముగిసింది. అవార్డులో 194 ఓట్లు ఉండగా 166 ఓట్లు పోల్ అయ్యాయి. కాగా టిడిపి బలపరిచిన అభ్యర్థి పంది కాశయ్యకి 49రాగ, వైసీపీ బలపరిచిన అభ్యర్థి బత్తుల శ్రీనివాసులు 117 ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థిపై వైసీపీ అభ్యర్థి 68 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై పులి రాజేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఓటింగ్ సరళిని తహశీల్దార్ వెంకటకృష్ణారెడ్డి సమీక్షించారు. అనంతరం నిర్వహించిన ర్యాలీలో మండల వైసీపీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచి కొర్ర భూలక్ష్మి, కిరా నాయక్, వైసిపి నాయకులు ఇండ్ల చిన్న వెంకటరెడ్డి, గ్రామంలోని నాయకులు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

వైవీని కలసిన వెన్నా దంపతులు

విశాలాంధ్ర-మార్కాపురం : వైసీపీ రాష్ట్ర అగ్ర నాయకులు వైవి సుబ్బారెడ్డిని శనివారం హైదాబాద్‌లోని ఆయన నివాసంలో అ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి ఇందిరా దంపతులు మర్యాదా పూర్వకంగా కలిశారు. వైవి సుబ్బారెడ్డికి వెన్నా దంపతులు సాయిబాబా చిత్ర పటాన్ని అందజేశారు.

ఇడమకంటి వివాహ వేడుకలో ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని ముత్తుముల భాస్కర్‌రెడ్డి కళ్యాణ మండపంలో పట్టణానికి చెందిన ఇడమకంటి రంగారెడ్డి, రమాదేవి దంపతుల కుమారుడు విశాల్‌రెడ్డితో శ్రీలక్ష్మీ లకు శనివారం జరిగిన వివాహ కార్యక్రమానికి నియోజకవర్గ టీడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గోన లావణ్య కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని గుడిపాటి పల్లి గ్రామపంచాయతీలో ఐదవ వార్డు సభ్యురాలు గోన లావణ్య అనారోగ్య కారణాల వలన మృతి చెందగా ప్రకాశం జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి లావణ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. లావణ్య భర్త గోనా షారోన్‌కు ధైర్యం అందించి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు కటికల రిబ్కా వెంకటరత్నం, కటికల వెంకటరత్నం, ఎంపీటీసీ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు విఎస్ ఫిలిక్స్, గోన లక్ష్మయ్య, కటికల.అగస్టిన్, వార్డ్ మెంబర్ అశోక్, దేవదానం, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బుర్రా

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని మారెళ్ళ గ్రామంలో పరిమి వారి వివాహ వేడుకలో కనిగిరి శాసన సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని వరుడుకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు వైసీపీ అభిమానులు ఉన్నారు.

పేదింటి యువతి పెళ్ళి ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పామూరుకి చెందిన షేక్ హబీబా కుటుంబానికి వివాహ ఖర్చుల నిమిత్తం శనివారం సంఘం కార్యాలయంలో సూర్య శ్రీ ట్రస్ట్ చైర్ పర్సన్ షేక్ షాహనాజ్ ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావుల ద్వారా 15 వేల రూపాయలు అందజయడమైనది. ముఖ్య అతిథిగా హాజరైన మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ తండ్రిని కోల్పోయి తల్లి మీద ఆధారపడిన ఈ యువతికి ప్రపంచ మానవత్వ దినోత్సవం రోజున ప్రవాస భారతీయుడు రఘురాం తాటిమల్ల సహకారంతో ఆర్థిక సహాయం అందచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ట్రస్ట్ కార్యదర్శి షేక్ సర్దార్ భాషా మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇప్పటికే ఎంతో మందికి వైద్యం, విద్య, తలదాచు కొనేందుకు ఇంటిని నిర్మించి ఇవ్వటం జరిగిందన్నారు. ఎవరైనా అర్హులైన పేదవారు విద్య, వైద్యం, జీవనోపాధి కోసం తమ సెల్ నెం.9703466669కి గానీ పాత ప్రజా రాజ్యం పార్టీ ఆఫీసు పక్కన గల తమ సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నందు కానీ తమను సంప్రదిస్తే చేతనైన ఆర్థిక సహాయం తాము అందిస్తామని తెలిపారు.

ఏ రంగంలో రాణించాలన్నా సృజనాత్మకత కీలకం

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఏ రంగంలో రాణించాలన్నా సృజనాత్మకత అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఒంగోలు కళా నిలయం ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని స్థానిక అంబేద్కర్ భవనంలో శనివారం నిర్వహించారు. కలెక్టర్ తోపాటు ఎస్.పి. శ్రీమతి మలిక గర్గ్ ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మనిషిలోనూ సృజనాత్మకత ఉంటుందని, దానిని సరైన దిశలో వినియోగిస్తే అద్భుతాలు ఆవిష్కృతమవు తాయని అన్నారు. ఫోటో అనేది ఒక చిత్రం మాత్రమే కాదని, ఎన్నో సందేశాలను అందిస్తుందని చెప్పారు. చిన్న విషయాలలోనూ, వస్తువులలోనూ దాగి ఉన్న అందాన్ని ఫోటో మాత్రమే ప్రతిబింబింపచేస్తుందని వ్యాఖ్యానించారు. ఫోటోగ్రఫీ రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని, సాంకేతికంగానూ ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. ప్రస్తుతం మానవుని సృజనా త్మకతకు పోటీగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రవేశించిందని చెప్పారు. ఈ టెక్నాలజీతోనూ పోటీపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్.పి మాట్లాడుతూ ఒత్తిడితో కూడిన నేటి జీవన విధానంలో మానసిక ప్రశాంతత కోసం ఫోటోగ్రఫీని అభిరుచిగా మార్చుకోవాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ వినియోగం పెరిగినందున మంచి ఫోటోలు తీసి జ్ఞాపకాలుగా పదిలపరచుకోవచ్చని అన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో ఉన్న వారికి పరిశీలనాత్మక దృష్టి పెంచుకోవడం ద్వారా మంచి ఫోటోగ్రాఫర్లుగా గుర్తింపు పొందవచ్చని అన్నారు. విభిన్న భావాలను వ్యక్తం చేయడానికి, ఈ ప్రకృతిలో ఉన్న అందాలను ఇతరులతో పంచుకోవడానికి ఫోటోలు ఉత్తమ మార్గాలు అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను కలెక్టర్, ఎస్.పి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర అతిధులు వీక్షించారు. ఫోటోగ్రఫీ రంగంలో ఉత్తమ సేవలకు గాను సీనియర్ ఫోటోగ్రాఫర్ తాడి రామచంద్రరావు, "ది హిందు" దినపత్రిక ఫోటోగ్రాఫర్ కె.శ్రీనివాస్‌ను అతిధులు సన్మానించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఫోటో కాంపిటీషన్లో విజేతలుగా నిలిచిన వారిని ఈ సందర్భంగా నగదు బహుమతి, జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి పొందిన చిన గంజాంకు చెందిన ఫోటోగ్రాఫర్ ఆర్. సీతారామయ్యకు రూ.20 వేలు, కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం నేదునూరుకు చెందిన వి.కె.ఆర్.ఎస్.శర్మ కు రూ.10 వేలు, వేటపాలేనికి చెందిన జి. బాలాజీ మోహన్ కృష్ణకు రూ.5 వేలు చొప్పున నగదు బహుమతి లభించాయి. మరో ఆరుగురికి కన్సోలేషన్ బహుమతులు దక్కాయి. రాష్ట్రేతర విభాగంలోనూ మరో ఐదుగురికి నగదు బహుమతులు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు, జాహ్నవి. నీట్ అకాడమీ డైరెక్టర్ పి.జనార్ధన్, రోటరీ క్లబ్ అధ్యక్షులు కె.గోపాలకృష్ణ, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జీవన్, ఐ.ఎం.ఏ. అధ్యక్షులు జాలాది మణిబాబు, అపెక్స్ స్కూల్ డైరెక్టర్ శివారెడ్డి, బి.ఎం. ఆర్. గోల్డ్ షాప్ అధినేత అర్జున్ రావు, డి.ఆర్.డి.ఏ. మరియు మెప్మా పి.డి. రవికుమార్, నేటి దినపత్రిక సూర్య బ్యూరో ఇన్చార్జి జి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస రెడ్డికి నివాళులర్పించిన ప్రతినిధులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : భారతదేశంలో రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ప్రాథమిక హక్కుల చైతన్య సారథి జస్టిస్ వీఎం తార్కుండే అని హైకోర్టు న్యాయవాది షేక్ కరీముల్లా పేర్కొన్నారు. జానుడి - సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రేటెస్ట్ ఇండియన్ జ్యూరిస్ట్స్ ఉపన్యాస పరంపరలో భాగంగా, విద్యావేత్త, అపెక్స్ స్కూల్ వ్యవస్థాపక కరస్పాండెంట్ మందాడి శ్రీనివాసరెడ్డి స్మారక ఉపన్యాస కార్యక్రమం శనివారం ఒంగోలు సుజాతనగర్‌లోని అపెక్స్ స్కూలులో నిర్వహించారు. కార్యక్రమానికి జాను డి డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యవక్తగా న్యాయవాది కరిముల్లా పాల్గొని ప్రసంగించారు. తొలుత శ్రీనివాసరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివకోటిరెడ్డి, సాహితీవేత్త నటీకే ఖాన్ ఉపాధ్యాయులు బాషా తదితరులు పాల్గొనగా కరిముల్లా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కుల మీద జస్టిస్ తార్కుండే అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. 1975లో ఎమర్జెన్సీని నిరసిస్తూ ఎమ్. ఎన్. రాయ్ స్థాపించిన సోషల్ రాడికల్ పార్టీలో చేరారని తెలిపారు. ఈ క్రమంలో తర్వాత కాలంలో భారత ప్రభుత్వం తార్కుండేను పద్మ విభూషణ్ గౌరవ పురస్కారంతో అభినందించిందని పేర్కొన్నారు. న్యాయ వాదిగా జీవితాన్ని ప్రారంభించి న్యాయమూర్తిగా ఎదిగి, సామాన్య ప్రజల హక్కుల కోసం కడదాకా పోరాడిన అచ్చమైన న్యాయవాది తార్కుండే అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత భారత రాజ్యాంగంలోని ప్రవేశికను ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రాథమిక హక్కుల లోని ఆర్టికల్స్ మీద క్విజ్ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్‌గా పోసిపోగు మౌనిక

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పసుపుగల్లు పంచాయతీ పరిధిలో గల చింతలపూడి గ్రామంలో 10వ వార్డుకు జరిగిన వైయస్సార్ సిపిబలపరిచిన అభ్యర్థి పోసి పోగు మౌనిక విజయం సాధించారు. మొత్తం 246 ఓటుకు గాను 231 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో వైయస్సార్ సిపి బలపరిచిన అభ్యర్థి పోసిపోగు మౌనికకు122 ఓట్లు రాగా టీడీపి బలపరిచిన అభ్యర్థి దాసరి సోనీకి 39 ఓట్లు మాత్రమే దక్కాయి. దీంతో డిపాజిట్ గల్లంతయ్యింది. సంగు విజయలక్ష్మికి 61 ఓట్లు దాసరి ఏమేలమ్మకు ఒక్క ఓటు రాగా 8ఓట్లు చెల్లకుండ పోయాయి. పోసి పోగు మౌనిక 21 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. నలుగురు అభ్యర్థులు పోటీలో ఉండడంతో దర్శి సీఐ జే రామకోటయ్య పర్యవేక్షణలో ముండ్లమూరు, తాళ్లూరు, దర్శి, ఎస్సైలు యు వి కృష్ణయ్య, బి ప్రేమ్ కుమార్, డి.రామకృష్ణ, ఏఎస్ఐ మోహనరావు, ఎస్బిఐ బాజీ 20 మంది పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. దర్శి డిఎస్పి అశోక్ వర్ధన్ రెడ్డి పోలింగ్ స్టేషను సందర్శించి ఓటర్ల సర్వేను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహ కరించాలని ఓటర్ల కు సూచించారు. అదే విధంగా భీమవరం రెండో వార్డు గుంటూరు నాగేంద్రమ్మ, వేంపాడు 11వ వార్డు గండి మరియమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల ఆర్వోగా కె.విజయకుమార్, ఎంపీడీవో ఎన్బిఎల్ హను మంతరావు జోనల్ ఆఫీసర్ కే వెంకటేశ్వర్లు. పోలింగ్ ఆఫీసర్ ఏలేవి ప్రసాద్. రూట్ ఆఫీసర్‌గా ఈ రాజశేఖర్ రెడ్డి వీఆర్వో సుశీల, పంచాయతీ కార్యదర్శి మౌలాలి పాల్గొన్నారు.

హోరా హోరీగా పోలింగ్

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని పొందూరు గ్రామం 1వ వార్డుకు నిర్వహించిన ఉప ఎన్నిక పోలింగ్ హోరా హోరీగా జరిగింది. శనివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ఉదయం 10 గంటలకే 60 శాతం పైగా నమోదవడం గమనార్హం. మండలంలోని 3 పంచాయతీలలో ఉప ఎన్నిక జరగాల్సి ఉండగా కందులూరు, వాసేపల్లిపాడు పంచాయతీల 2 వార్డులకు అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు. శనివారం పొందూరు గ్రామ పంచాయతీలోని 1వ వార్డుకు మాత్రమే ఉప ఎన్నిక జరిగింది. 1వ వార్డులో మొత్తం 237 ఓట్లు ఉండగా 205 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 1 ఓటు చెల్లనిదిగా ఉంది. పోలైన 204 ఓట్లలో 136 ఓట్లు టిడిపి బలపరిచిన అభ్యర్థి పిడికిటి శ్రీనాథ్‌కు రాగా, 68 ఓట్లు టిడిపి రెబల్, వైసీపీ బలపరిచిన అభ్యర్థి చింతపల్లి శ్రీనివాసులుకు వచ్చాయి. దీంతో టిడిపి బలపరిచిన అభ్యర్థి పిడికిటి శ్రీనాథ్ 1వ వార్డు ఉప ఎన్నికలో గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. పొందూరు ఉప ఎన్నికలో 83% పోలింగ్ నమోదైనట్లు ఎంపిడిఓ పి రత్నజ్యోతి పేర్కొన్నారు. పొందూరు గ్రామ పంచాయతీలోని 1వ వార్డు సభ్యుడు, గ్రామ ఉప సర్పంచ్‌గా ఉన్న కాట్రగడ్డ అనిల్ మరణించడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. టిడిపికి కంచుకోటగా ఉన్న పొందూరు గ్రామంలో అధికార వైసిపి నేతలు ఎలాగైనా తమ అభ్యర్థిని గెలిపించాలని చేసిన విశ్వ ప్రయత్నాలు సైతం విఫలమయ్యాయి. పొందూరు ప్రజలు ఎట్టకేలకు మళ్ళీ టిడిపి అభ్యర్థికే మద్దతు పలికారు.

పట్టుదలతో చదివితే విజయం మీదే

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టుదలతో చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. మండలంలోని పాదిలికొండపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 10 మంది విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు అవసరమైన స్టడీ మెటీరియల్స్‌ను ఆయన శనివారం అందజేశారు. పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. వివిధ రకాల పోటీ పరీక్షలు వ్రాసి తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్ష వ్రాయుటకు చెల్లించాల్సిన ఫీజులను, అవసరమైన పరీక్ష సామాగ్రిని, మెటీరియల్స్‌ను తన సొంత నిధులతో చెల్లిస్తున్నట్లు తెలియజేశారు. మెటీరియల్స్ పంపిణీ డాక్టర్ మొర్రి పిచ్చయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం సుబ్బారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వరలక్ష్మమ్మ, రమాదేవి, ఆరీఫ్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఎన్‌సీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : తెలుగు యువత నాయకులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు మధ్య నరసింహారావు చౌదరి కేక్ కట్ చేశారు. మండల, జిల్లా, స్థానిక నాయకులు నరసరావు చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కనిగిరి టిడిపి ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అంకాలమ్మ వీధిలో జరిగిన మహిళా శక్తి ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. నరసింహ నరసింహారావు చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, పందిటి హరీష్, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు, పువ్వాడ రామారావు, ఇర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, దోలా శేషాద్రి, పోక వినోద్, మొబీనా మౌలాలి, ఫిష్ మౌలాలి తదితరులు నరసింహారావు చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

పంట కోత ప్రయోగం దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదం

విశాలాంధ్ర-దర్శి : పంట కోత ప్రయోగం దేశ ఆర్థిక అభివృద్ధికి దోహద పడుతుందని దర్శి వ్యవసాయ శాఖ ఎడిఎ బాలాజీ నాయక్ అన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు, కురిచేడు, దొనకొండ, పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల వ్యవసాయశాఖ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఎడిఎ మాట్లాడుతూ పంట కోత ప్రయోగం వలన పంటలు దిగుబడి అంచనా వేయటం, ప్రభుత్వం ఎగుమతి, దిగుమతులకు పాలసీపై నిర్ణయం తీసుకోవటానికి, పంట నష్టం జరిగినప్పుడు రైతులకు ఆర్థిక సహాయం చేయుటకు ఉపయోగపడుతుందన్నారు. మన జిల్లాలో వరి, సజ్జ, కంది, శనగ, మినుము పైర్లను వ్యవసాయశాఖ తమ పథకంలోకి చేర్చటం జరిగింది అన్నారు. ఈ పైర్లను ఎన్‌సిఐపి యాప్ ద్వారా ఈ ప్రయోగంలు చేయాలని కోరారు. మిగత పైరులను ఎపిసిసి ఈ యాప్ ద్వారా చేయాలని ఎడిఎ అన్నారు. పంట కోత ప్రయోగంను అశ్రద్ధ చేయకుండా సకాలంలో చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప గణాంకా అధికారి యంవి వాసు దేవరావు, సుధాకర్, మండల వ్యవసాయశాఖ అధికారులు, విఏఎలు, మండల గణాంక అధికారులు పాల్గొన్నారు.

రామచంద్ర యాదవ్‌ని కలిసిన పెట్టెల

విశాలాంధ్ర-గిద్దలూరు : బిసివై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్‌ను విజయవాడలోని ఐలాపురం ప్యాలెస్‌లో గిద్దలూరు నియోజకవర్గం బీసీవై పార్టీ నాయకులు పెట్టెల నారాయణ యాదవ్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. వీరి మధ్య నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనార్టీలకు రాజకీయంలో జరుగుతున్న అన్యాయాల గురించి చర్చించినట్లు పెట్టేలా తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని ఆయా గ్రామాల నుంచి బీసీవై పార్టీ కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.త్వరలో గిద్దలూరు కు బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ వస్తున్నారని ఆయన తెలిపారు. ఈయన వెంట బిసివై పార్టీ యువ నాయకులు పెట్టెల శ్రీరామ్ యాదవ్,సత్వేలి శివ ఉన్నారు.

వైసీపీ పాలనకు కాలం దగ్గర పడింది

- స్థానిక ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం
- మహిళా శక్తి పథకాలు ఇంటింటా ప్రచారం ఉధృతం చేయాలి
- కనిగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్ర వ్యాప్తంగా శనివారం జరిగిన స్థానిక ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని సత్తా చాటిందని కనిగిరి మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక అంకాలమ్మ వీధిలో మహిళా శక్తి ఇంటింట ప్రచారంలో ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అరాచక పాలన సాగిస్తున్న సైకో ప్రభుత్వానికి కాలం చెల్లిందని 2024 ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించబోతుందన్నదానికి స్థానిక ఉప ఎన్నికలే నిదర్శనం అన్నారు. అధికారంలో ఉన్న వైసీపీ పాలకులు ఎన్ని ప్రలోభాలు పెట్టిన స్థానిక ఉప తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలు సాధించిందన్నారు. రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలు ఇంటింటా ప్రచారంలో పాల్గొని వైసీపీ అవినీతి అరాచక పాలన గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో మద్దిశెట్టి రమాదేవి, యస్. కె రహిమున్నీ, ఓరుగంటి సుబ్బమ్మ, జగదాభి రమణమ్మ, ఆవుల రమణమ్మ, పాడే నాగమణి, పందిటి హరీష్, పాలపర్తి వెంకటేశ్వర్లు, మన్నం రమణయ్య, యస్‌కె ఖాజా రాంతుళ్ళ, ఇర్రి కోటిరెడ్డి, తడికమల్ల సుబ్బారావు, ఉప్పలపాటి హరి బాబు,యస్.కె చిన్న హజరత్, నర్సింగ్ సాంబయ్య, పులి నాయబా, మోబిన మవ్ లాలి, నోస్సం నాగేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు

అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మేరీ సారా దానమ్మ

విశాలాంధ్ర-గిద్దలూరు : విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టపడి చదివితే వారి భవిష్యత్తు బంగారంలా ఉంటుందని అడిషనల్ జూనియర్ సివిల్ గేట్స్ బి మేరి సారా దానమ్మ అన్నారు. పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ చిన్నతనం నుంచే మీరు కష్ట పడి చదివితే మీ భవిష్యత్తు బాగుంటుందని, మీ తల్లిదండ్రులకు, మీరు చదివిన స్కూలుకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, అలాగే సమాజంలో ఇప్పడు పరిస్థితులు సరిగా లేవని,మీ మీద ఎదుటి వారి ప్రవర్తన ఎలా ఉంది అని గ్రహించాలని,లేకపోతే మీ భవిష్యత్తుకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. అనంతరం సబ్ జైల్ నందు జరిగిన ఆకస్మిక తనిఖీలో న్యాయమూర్తి ఖైదీలతో ఆహార పదార్థాల గురించి,వైద్య సదుపాయాల గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. స్తోమత లేని ఖైదీలకు ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేసి న్యాయ సహాయం చేస్తామని తెలిపారు.మీకు ఎటువంటి సమస్య ఉన్న మాకు తెలుయజేయలని, ఇక్కడ కంప్లైంట్ బాక్స్‌లో మీ సమస్యలు పేపర్ మీద రాసి బాక్స్‌లో వేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జైల్ సూపరెండేంట్ యూ. లింగారెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర్లు నాయక్, పారాలీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, జైల్ సిబ్బంది, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లోని గ్రామ కంఠం ఆస్తులకు పూర్తిహక్కులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లోని గ్రామ కంఠం ఆస్తులకు సంబంధించి పూర్తి హక్కులు కల్పిస్తుందని డిఎల్‌పిఓ ఆర్ పద్మ అన్నారు. మండలంలోని శంకరాపురం గ్రామాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సామిత్వ పథకం ఏర్పాటు చేసిందని ఆ పథకం ద్వారా గ్రామంలోని గ్రామ కంఠం ఆస్తులు సంబంధించి ఎవరైనా ఉన్నట్లయితే వారికి ప్రభుత్వం పూర్తి హక్కులు కల్పిస్తూ పత్రం అందిస్తుందన్నారు. ఈ పత్రం ద్వారా బ్యాంకుల ద్వారా లోన్లు కూడా పొందవచ్చు అన్నారు. గ్రామంలో గ్రామకంఠం ఆస్తులు ఉన్నట్లయితే వారు సచివాలయం దరఖాస్తు చేసుకున్నట్లయితే వారికి పూర్తి హక్కులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి డి ఓ ఎస్.కె మౌలాలి, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత పంచాయతీ కార్యదర్శి బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు వెరిఫికేషన్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు పంచాయితీలోని బూతు నెంబర్ 85,86 ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్‌చార్జి షేక్ రజ్జబ్‌బాషా శనివారం పాల్గొన్నారు. స్థానిక పాఠశాలలో కోవిలంపాడు ఓటరు వెరిఫికేషన్ బీఎల్ఓ హరీష్ మరియు విజయలక్ష్మిలు ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించగా రజ్జబ్‌బాషా పాల్గొని ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియలో ఎలాంటి పక్షపాతం లేకుండా చేయాలని బూత్ లెవల్ ఆఫీసర్‌ను కోరడం జరిగిందని రజ్జబ్‌బాషా తెలిపారు. కొత్త ఓటర్లను చేర్పించడం, మరియు చనిపోయిన ఓటర్లను తీసివేయడంలో నిజాయితీగా చేయాలని మండల క్లస్టర్ ఇన్‌చార్జి రజ్జబ్‌బాషా ఈ సందర్భంగా కోరారు.

వెంగమాంబ సన్నిధిలో దారపనేని

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ జగన్మాత శ్రీశ్రీశ్రీ వెంగమాంబ అమ్మవారిని శనివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం వలన సుఖ సంతోషాలు కలుగుతాయని భక్తులకు అపారమైన నమ్మకం అని దారపనేని పేర్కొన్నారు. వెంగమాంబ అమ్మవారి దర్శనార్థం దేశం నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో వచ్చి దర్శించుకుంటారని, ఉభయ తెలుగు రాష్ట్రాలలో అమ్మవారి పేరిట ఎన్నో వ్యాపార సంస్థలు నిర్వహించి, దేదీప్యమానంగా వెలుగొందు తున్నారని, వెంగమాంబ తల్లిని దర్శించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని తెలిపారు. మిలియన్ సుబ్బ రాయుడు (ఎమ్మెస్సార్ చౌదరి), దారపనేని నరసింహ నాయుడు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

ఉప ఎన్నికల్లో టీడీపీ హవా

విశాలాంధ్ర-శింగరాయకొండ : శింగరాయకొండ మండలం పాకల పంచాయితీలోని వైసీపీ అభ్యర్థి కుర్రు ప్రసన్న కుమార్‌పై టీడీపీ అభ్యర్థి చంద్రశేఖర్ విజయం సాధించారు. శింగరాయకొండ 16వ వార్డులో జనసేన అభ్యర్థిపై వైసీపీ అభ్యర్థి షేక్ షాబీరా 263 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మూలగుంటపాడు 10వ వార్డులో వైసీపీ అభ్యర్థిపై టీడీపీ అభ్యర్థి అంబటి శ్రీనివాసరావు 63 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. టీడీపీ అభ్యర్థులు సంబరాల్లో మునిగి తేలుతున్నారు.

నగర పంచాయతీలో చెత్త పన్ను వద్దు

విశాల్లంధ్ర-దర్శి : దర్శి నగర పంచాయతీలో చెత్త పన్ను వసూలు చేయరాదని మున్సిపాల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య కోరారు. దర్శి నగర పంచాయతీ సమావేశం చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో గతంలో చేసిన పనులకు సంబదించిన బిల్లు లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని చెల్లించాలని కోరారు. ట్రాక్టర్‌లు రిపేర్ చేయించాలి అని కోరారు. తాగు నీటికి సంబంధించి ప్రభుత్వం 121 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది దీని పై చర్చించారు. ఈ సమావేశంలో కమిషనర్ మహేశ్వరరావు, వైస్ చైర్మన్‌లు స్టీఫెన్, తలారి కోటయ్య, డిఈ అబ్దుల్ రహీం, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు దండిభొట్ల వెంకటసుబ్బయ్య, శ్రీనివాస్ శాస్త్రి, దేవస్థానం సిబ్బంది కొండవీటి శ్రీనివాసరావు, మహేష్, విష్ణు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మహిళల సంక్షేమమే ధ్యేయంగా మహా నాడు వేదికగా ప్రవేశపెట్టిన మహాశక్తి సంక్షేమ పథకాలు తెదేపా నాయకులు ఇంటింటికి తిరిగి పథకాలపై అవగాహన కల్పించారు. నియోజకవర్గంలోని పిట్టువారిపాలెం గ్రామ పంచాయితీ రాముల వారి గుడి సెంటర్ నుండి ఇంటింటికి తిరిగి పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తేనే మహిళల అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం టీడీపీ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌతరపు జనార్ధన్ రావు,పురుషోత్తం, సుబ్రహ్మణ్యం, చంద్రమౌళి, కొమ్మనబోయిన రజిని, బుర్రా కవిత, యర్ర శివ నాగమల్లేశ్వరి, నందం లావణ్య, బుద్ధి దుర్గా మల్లేశ్వరి, దేవన విజయలక్ష్మి, ఆకురాతి సుజాత, పడవల లలిత, తిరువీధుల నారాయణమ్మ, షేక్ పర్వానా, పొట్టేటి రాజేశ్వరి, శిరందాసు కాళిదాస్ పాల్గొన్నారు.

ముస్లిం ఐక్యవేదిక జిల్లా కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ముస్లిం ఐక్యవేదిక జిల్లా కార్యాలయంను మండ లంలోని చందో లులో ప్రారంభించిన ట్లు రాష్ట్ర అధికార ప్రతినిధులు సయ్యద్ ఖలీల్, అబ్దుల్ అజీజ్ తెలిపారు.శనివారం చందోలులో వారు మాట్లాడుతూ ఈ నెల 27న గుంటూరులోని బి కన్వెన్షన్‌లో జరిగే ముస్లిం ఐక్యవేదిక సమావేశానికి ప్రతి ఒక్క ముస్లిం సోదరులు పాల్గొనాలని వారు కోరారు.ముస్లిం సోదరులు ఐక్యతే తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక బాపట్ల జిల్లా అధ్యక్షులు మౌల బేగ్, ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్ బాషా, కర్లపాలెం మండల అధ్యక్షులు బాజీ బాబు, నియోజకవర్గ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ (తాజు), సెక్రటరీ ఇస్రా, జిల్లా గౌరవ అధ్యక్షులు జిలాని, మస్తాన్ బెగ్, రియాజ్, భాషా, సయీమ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం పనులు ప్రారంభం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానం తూర్పు భాగంలో గల ఖాళీ స్థలము లలో దేవాదాయ శాఖకు చెందిన సిజిఎఫ్ గ్రాంట్ రూ.54 లక్షలతో 4వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కళ్యాణ మండపం పనులు శనివారం ప్రారంభమైయ్యాయని ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి శనివారం తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ఎండోమెంట్ ఏఈ ఆర్.చక్రధర్‌రావు ఆదేశించారని పనులు కాంట్రాక్టర్ దాసరి కృష్ణ తమ సిబ్బందితో వచ్చి ప్రారంభం చేసి అతి త్వరలోనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

పీడీసీసీబీ చైర్మన్ ప్రసాద్‌రెడ్డిని సన్మానించిన నేతలు

విశాలాంధ్ర-కనిగిరి : ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ ప్రసాద్‌రెడ్డిని శనివారం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ రావి రామనాథం కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను సాధించాలన్నారు. బాపట్ల జిల్లా డిసిఒ కె.వి.రామారావు పాల్గొన్నారు.

చిన్నమట్లపూడిలో అధికార పార్టీ నాయకుల రిగ్గింగ్

విశాలాంధ్ర -రేపల్లె : వార్డుమెంబర్ ఎన్నికల్లో వైసీపీ నాయకులు పోలీసులను అడ్డం పెట్టుకుని రిగ్గింగ్‌కు పాల్పడ్డారని టీడీపీ వర్గీయులు ఆరోపించారు. నగరం మండలం చినమాట్లాపూడి గ్రామంలోని 3వ వార్డుకు శనివారం నిర్వహించిన ఎన్నికల్లో అధికారపార్టీ నాయ కులు వీరంగం సృష్టించారు. ఉదయం 11 గంటల వరకు ప్రశాంతంగా జరిగిన ఎన్నికలు అధికార పార్టీ నాయకులు రావటంతో గందరగోళం నెలకొంది. వైసీపీ నాయకులు ఓటమి భయంతో పోలింగ్ భూత్‌లోనికి ప్రవేశించి దౌర్జన్యంగా టీడీపీ పోలింగ్ ఏజెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మునాఫ్‌ను బయటకు నెట్టి వేశారని చెప్పారు. వైసీపీకి చెందిన నిజాంపట్నం మాజీ జడ్పిటిసి ప్రసాదం వాసుదేవరావు పోలింగ్ బూత్‌లోకి రావడంతో అలజడి రేగిందన్నారు. అడ్డు చెబితే అంతు చూస్తామని బెదిరించి రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రసాదం వాసుదేవరావు, స్థానిక సర్పంచ్, ఇతర వైసీపీ సానుభూతిపరులు బూత్‌లోనికి వస్తున్న అక్కడ ఉన్న రూరల్ సీఐ శివశంకర్, ఎస్సై రామకృష్ణ అడ్డు చెప్పకుండా రిగ్గింగ్ చేస్తుంటే సహకరించారని ఆరోపించారు. చిన మాట్లాపూడి 3వ వార్డులో మొత్తం 290 మంది ఓటర్లు ఉండగా 266 ఓట్లు పోలయ్యాయి. 135 మంది మహిళలు, 131 మంది పురుషులు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. రిగ్గింగ్ నేపథ్యంలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు వెళ్లకుండా టీడీపి వర్గీయులు నిరసన వ్యక్తం చేశారు. పెద్దల జోక్యంతో కౌంటింగ్ నిర్వహించారు. వైసీపీకి చెందిన నూరుద్దీన్, సమీప టీడీపీ సానుభూతి పరునిపై 62 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

వైసీపీ బలపరిచిన అభ్యర్థి గెలుపు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని పందువ పంచాయతీలో జరిగిన వార్డు ఎన్నికలలో వైసిపి బలపరిచిన అభ్యర్థి కుమ్మరి కుంట మరియమ్మ గెలుపొందారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికలలో వైయస్సార్ పార్టీ బలపరిచిన మరియమ్మ గెలుపొందినట్టు వైఫ్ ఎంపీపీ డాక్టర్ ఎర్రబోయిన భారతి తెలిపారు. ఈ క్రమంలో పార్టీ శ్రేణులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నాగూర్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు వైయస్సార్ పార్టీని ఆదరిస్తున్నారని కనిగిరి నియోజక వర్గంలో శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ పనితీరుల ప్రజలు వైసిపి పార్టీని అభిమానిస్తున్నారని అందుకు నిదర్శనమే ఈ ఫలితాలని తెలిపారు.

అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కుల మత వర్గ విభేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే జగనన్న లక్ష్యమని శాసన సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని మురుగమ్మి సచివాలయం పరిధిలోని జంగాలపల్లె గ్రామంలో గడపగడపకు మన కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందించడమే ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు. సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలియజేశారు సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెష్యన్య వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ జడ్పిటిసి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి సచివాలయాల కన్వీనర్ శీలం సుదర్శన్ యూత్ అధ్యక్షుడు మేకల మాల్యాద్రి ఎంపీటీసీలు సర్పంచ్ నల్ల గంగుల శ్రీను మండల నాయకులు బత్తుల అంజయ్య యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నాగిరెడ్డి, కోటిరెడ్డి, నాగేశ్వరరావు, పులిరవి, వెంకటేశ్వర్లు, గుర్రం మల్యాద్రి నరసింహరెడ్డి మడతల ఓబుల్ రెడ్డి ముప్పూరి వెంకటేశ్వర్లు ఆలూరి కొండారెడ్డి కోటిరెడ్డి సచివాలయ సిబ్బంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి వెంకటనాగరాజు గెలుపు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని చెన్నపునాయునిపల్లి పంచాయితీ 6వ వార్డు ఉప ఎన్నిక ఉత్కంఠంగా జరిగింది. ఈ వార్డు ఉప ఎన్నికల్లో యనమల వెంకటనాగరాజు 4 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్‌డి ఇసాక్ తెలిపారు. ఈ వార్డులో 112 మంది ఓటర్లు ఉండగా అందులో 59 మంది మహిళలు, 48 పురుషులు మొత్తం 107 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. వెంకటనాగరాజుకు 54 ఓట్లు రాగా షేక్ గౌస్‌కి 50 ఓట్లు, నారిశెట్టి వెంకటయ్యకు 3 ఓట్లు వచ్చినట్లు పేర్కొన్నారు. గెలుపొందిన వెంకటనాగరాజుకు ఎన్నిక ధృవపత్రం అందజేశారు. చెన్నపునాయునిపల్లి ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు సొంతగ్రామం, మాజీ ఎంపీపీ తెలుగుదేశం నాయకుడు పోదేటి పెద్ద అల్లూరయ్యది ఇదే గ్రామం. వీరిద్దరు ఈ వార్డు ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఉత్కంఠ పోరులో తెదెపా మద్దతు దారుడు యనమల వెంకటనాగరాజు విజయం సాధించారు. గెలుపొందేందుకు మాజీ ఎంపీపీ అల్లూరయ్య, ఆయన కుమారుడు గోపి తెలుగుదేశం నాయకులు కృషి చేశారు. ఎన్నికను ఎంపీడీఓ ఈశ్వరమ్మ, తహశీల్దార్ షేక్ నాగూర్‌మీర, ఈఓఆర్‌డి సీతారామయ్యలు పర్యవేక్షించారు. సీఐ కె శ్రీనివాసులు, ఎస్ఐ అనిల్‌కుమార్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

గుంటుపల్లి వార్డు ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయం

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని గుంటుపల్లి గ్రామంలో మూడో వార్డుకు శనివారం జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన వడ్డే చిన్నమ్మ 22 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఆమె మాట్లాడుతూ కనిగిరి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఒక్కరి నరసింహారెడ్డి ఆశయంతో పార్టీ శ్రేణుల సమిష్టి కృషితో విజయం సాధించినట్లు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో 2024 ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేస్తానని ఆకాంక్షించారు. మూడో వార్డులో విజయం సాధించిన వడ్డే చిన్నమ్మను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య మండల నాయకులు అభినందించారు.

షేక్ లాల్ అహ్మద్, తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - బల్లికురవ : స్వాతంత్ర దినోత్సవ రోజున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా ప్రతిభ కనపరిచి అవార్డులు అందు కున్న అధికారులను శనివారం బల్లికురవ తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఏఎస్ఓగా అమర్నాథ్ ఉత్తమ వీఆర్వోగా మల్లాయపాలెం గ్రామ వీఆర్వో రత్నరాజు ఉత్తమ గ్రామ సర్వేయరుగా ఎస్ఎల్ గుడిపాడు సర్వే షేక్ ఇమాన్‌లు పంద్రాగస్టు రోజున అవార్డులు అందుకోగా ఈరోజు తాసిల్దార్ రవిబాబు,డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్,వీఆర్వోలు విలేజ్ సర్వేర్లు వీరిని ఘనంగా సన్మానించారు.